నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

మంగళవారం 17 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 17, 2023 | SIDDIPET | పేజీలు : 12 PAGES




సిద్దిపేటలో సీఎం కేసీఆర్ బహిరంగ సభా స్థలిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

## లక్ష మందితో ఆశీర్వాద సభ

- సిద్దిపేట మట్టి బిడ్డకు ఘనస్వాగతం పలకాలి
- 20 వేల మందితో భారీ బైక్ ర్యాలీ
- మహిళలు బతుకమ్మలు, బోనాలతో తరలిరావాలి
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు

2



## నేడు సిద్దిపేటకు జనహృదయ నేత

### సిద్దిపేటలో సీఎం కేసీఆర్ ప్రజా ప్రగతి ఆశీర్వాద సభ

- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీస్ ఉన్నతాధికారులు
- గులాబీమయమైన సిద్దిపేట పట్టణం

2

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మంగళవారం సిద్దిపేటలో నిర్వహించే ప్రజాప్రగతి ఆశీర్వాద సభలో పాల్గొంటారు. సాయంత్రం జరిగే సభకు నియోజకవర్గం నుంచి లక్ష జనం హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. సోమవారం మంత్రి హరీశ్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. సభకు వచ్చే జనానికి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. సీఎం ప్రసంగం కోసం అన్నివర్గాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. – సిద్దిపేట, అక్టోబర్16

- జాతీయ,రాష్ట్రస్థాయిలో అనేక అవార్డులు సొంతం
- సంక్షేమం, వినూత్న పాలసీలు అమలు
- జిల్లా ఏర్పాటుతో చేరువైన పాలన
- అందుబాటులోకి వచ్చిన రైలు సౌకర్యం
- విద్య, వైద్యం, రోడ్లు, సాగు, తాగునీటి సమస్యలు పరిష్కారం
- నాటిఎన్నికల నినాదాలు... నిజం చేసిన సీఎం కేసీఆర్
- మంత్రి హరీశ్‌రావు కృషితో అద్భుత ప్రగతి

8




అభివృద్ధిలో రాష్ట్రానికే ఆదర్శం సిద్దిపేట నియోజకవర్గం 1

## అవార్డుల ఖిల్లా.. అభివృద్ధికి అడ్డా..

స్వరాష్ట్రంలో సిద్దిపేట నియోజకవర్గం అవార్డుల ఖిల్లాగా.. అభివృద్ధికి అడ్డాగా మారింది. అభివృద్ధి, సంక్షేమం, వినూత్న కార్యక్రమాల అమలులో ఈ నియోజకవర్గం ముందు వరుసలో ఉన్నది. జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు సాధించి సత్తాచాటింది. మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆధ్వర్యంలో విద్య, వైద్యం, రోడ్లు, సాగు, తాగునీరు, మౌలిక వసతుల కల్పనలో జిల్లా అద్భుతమైన ప్రగతిని సాధించింది. దశాబ్దాల ఆకాంక్షలను సాకారం చేస్తూ సీఎం కేసీఆర్ సిద్దిపేట జిల్లాతో పాటు ప్రభుత్వ మెడికల్ కళాశాల, నూతన సమీకృత కలెక్టరేట్, ఐటీ టవర్ ఏర్పాటు చేశారు. సిద్దిపేట నర్సాపురం వద్ద ఒకేచోట 45 ఎకరాల విస్తీర్ణంలో 2460 డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి పేదలకు అందించారు. సిద్దిపేట ప్రజలకు రైలు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు సాధించింది. చిన్నకోడూరు మండలం చంద్లాపూర్–పెద్దకోడూరు గ్రామాల శివారులో శ్రీరంగనాయక సాగర్ రిజర్వాయర్‌ను నిర్మించింది. ప్రభుత్వం టూరిజం హబ్‌గా దానిని అభివృద్ధి చేస్తున్నది. సమైక్య రాష్ట్రంలో ఒక్క పంటకు నీళ్లందలేని పరిస్థితి నుంచి ప్రస్తుతం రైతులు ఏటా మూడు పంటలు పండిస్తున్నారు. – సిద్దిపేట, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



సిద్దిపేట కేసీఆర్ నగర్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయం



జనగామ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

### తెలంగాణ ఐకాన్.. ముఖ్యమంత్రి కేసీఆర్

- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

### గజ్వేల్, సిద్దిపేటలా జనగామను తీర్చిదిద్దుతా

- జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## రెవెన్యూ డివిజన్‌గా చేర్యాల

లోపలి పేజీల్లో..

### ప్రభుత్వం ఏర్పడ్డ నెలలోనే జీవో ఇస్తా

- చేర్యాలపై నాకు ప్రత్యేక ప్రేమ
- ఇక్కడ నా చిన్ననాటి స్నేహితులు ఉన్నారు
- జనగామ వందశాతం అభివృద్ధి సాధిస్తది
- భవిష్యత్‌లో ఐటీ కారిడార్.. పరిశ్రమలతో ప్రగతిబావుటా ఎగరేస్తది
- జనగామపై మరిన్ని వరాలు కురిపించిన సీఎం కేసీఆర్
- పల్లా అడిగిన వెంటనే పచ్చజెండా..
- జనగామను బాగుచేసే బాధ్యత నాదే
- చేర్యాలలో ఎన్నికల ముగింపు సభకు వస్తా
- మీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించండి
- నాడు బచ్చన్నపేట కరువును చూసి ఏడ్చిన
- ఇప్పుడు పచ్చదనం చూసి సంతోషపడుతున్నా
- ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు
- జనగామలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్

''చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలన్నది ఆ ప్రాంత ప్రజల కోరిక.. అదేం పెద్ద విషయం కాదు.. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని రండి..ప్రభుత్వం ఏర్పడిన నెలరోజుల్లోనే చేర్యాల రెవెన్యూ డివిజన్ జీవో విడుదల చేస్తా.. హైదరాబాద్‌కు సమీప ప్రాంతం కాబట్టి జనగామ వందశాతం అభివృద్ధి చెంది తీరుతది.. భవిష్యత్‌లో ఐటీ కారిడార్.. పరిశ్రమలతో చాలా అద్భుతంగా మారుతది. జనగామకు నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు కూడా వస్తయ్'' అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. జనగామ నియోజకవర్గ కేంద్రంలో సోమవారం కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించిన బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ'లో ఈ ప్రాంతానికి మరిన్ని వరాలు కురిపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరిన అన్నింటికీ వెంటనే ఓకే చెప్పారు. 'ఎమ్మెల్యే కాకముందే నియోజకవర్గ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి తపన పడే ఇట్లాంటి మంచి నాయకుడు ఉండాలె' అంటూ పల్లాపై ప్రశంసల జల్లు కురిపించారు. 'పొన్నాల దీవెన.. ముత్తిరెడ్డి ఆశీర్వాదంతో లక్ష మెజార్టీతో పల్లా గెలుపు ఖాయమైంది' అని సీఎం స్పష్టం చేశారు.

– జనగామ/చేర్యాల, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ)



జనగామ సభకు హాజరైన అశేషజనం